


కెరటం ( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
బుధవారం 18, అక్టోబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## గూడెం రాజకీయాల్లో
# వద్దిరాజు మార్క్

### వనమా గెలుపులో అన్నీ తానై చక్రం తిప్పుతున్న రవిచంద్ర

- వరుస టూర్లు సమావేశాలతో క్యాడర్ లో నూతనోత్సాహం..
- అసమ్మతి నేతలపై ప్రత్యేక ఫోకస్...
- సామాన్య కార్యకర్తల నుండి బడా నాయకుల వరకు అందరితో టచ్ లో ఉంటున్న వద్దిరాజు..
- నవంబర్ 5న సీఎం సభ విజయవంతానికి స్పెషల్ ఫోకస్..
- పాల్వంచలోని వనమా నివాసంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం
- స్పీచ్‌తో అదరగొట్టిన ఎంపి వద్దిరాజు రవిచంద్ర



కొత్తగూడెం, అక్టోబర్17(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం నియోజవర్గ రాజకీయాల్లో రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవి చంద్ర తనదైన మార్క్ చూపిస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు బాధ్యతలను నియోజకవర్గ ఇన్చార్జిగా తన భుజాలపై వేసుకొని తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. సామాన్య కార్యకర్త నుండి నియోజకవర్గం లోని పెద్ద నాయకులతో సహా అందరికీ టచ్ లో ఉంటూ వారి బాగోగులు తెలుసుకుంటూ నియోజకవర్గ నాయక త్వంతో అనునిత్యం చర్చలు జరుపుతూ వరుస టూర్లతో క్యాడర్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. అసమ్మతి నేతలు అలకలతో మిగతా 2లో..



# అజయ్ ఓటమి ఖాయం

### బీఆర్ఎస్ నేతలంతా బంధీపోట్లే..

- పార్టీ మార్పులపై పువ్వాడ కు మాట్లాడే అర్హత లేదు
- పరిపాలన నచ్చకే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ ఫైర్
- ఆరు గ్యారెంటీ లతో కకావికలం
- ఓటు అడగడానికి బీఆర్ఎస్‌కు భయం: జావేద్
- తుమ్మలను విమర్శించే అర్హత అజయ్‌కు లేదు: కమర్తపు మురళి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బందీ పోటు దొంగలు కాంగ్రెస్‌లో లేరని అసలైన బంధి పోటు దొంగలు బీఆర్ఎస్ పార్టీ నాయకులే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళ వారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత రెండు మూడు రోజుల నుండి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బంది పోటు దొంగల్లా వచ్చి పార్టీ మార్పులు చేపిస్తున్నారని ఆరోపించడం హాస్యాస్ప దంగా ఉందని తెలిపారు. పార్టీ ఫిరాయింపుల మిగతా 2లో..

### పీసువాగు నిర్మాణం పనులు ఎప్పుడు
# పూర్తి చేస్తారు

- నలుగురు ఎమ్మెల్యేలు మారిన నేటికీ పూర్తికాని పీసువాగు ప్రాజెక్ట్
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

పాల్వంచ, అక్టోబర్17(కెరటం ప్రతినిధి)

పాల్వంచ మండల పరిధిలోని మల్లారం దాని చుట్టుపక్కల 8 గ్రామాలకు సాగునీరు అందించే పీసువాగు ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారని బీఎస్పీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ప్రశ్నించారు. మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉల్వనూర్, మిగతా 2లో..





# మదన్‌లాల్ గెలుపును
# ఎవరూ ఆపలేరు

- వైరాతో సహా అన్ని సీట్లు మావే
- సమిష్టిగా ముందుకు కదలాలి
- వైరా నియోజకవర్గ ముఖ్య నాయకులు, సమన్వయ, బూత్ కమిటీల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ

ఖమ్మం, అక్టోబర్ 17, కెరటం న్యూస్

ఎవరెన్ని మాయ, మోసపు మాటలు మాట్లాడినా వైరాతో సహా ఖమ్మం జిల్లాలోని అన్ని సీట్లను బీఆర్ఎస్ పార్టీ గెల్చుకోబోతుందని వైరా నియోజకవర్గ ఇంచార్జి , బీఆర్ఎస్లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో మంగళవారం జరిగిన మిగతా 2లో..

# అజయ్ ఓటమి ఖాయం

(మొదటిపేజీ తరువాయి..)

గురించి మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి పువ్వాడ అజయ్ కుమార్ కు లేదని హితవు పలికారు. అధికార పార్టీలో ఉండి కూడా ప్రతిపక్ష పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారంటే రాష్ట్రంలో ఉన్న రాచరిక పాలన కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని తెలిపారు. పార్టీ మార్పులపై మీరు చేస్తే సంసారం మేము చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. పార్టీ మారేవాళ్ళకి కాంగ్రెస్ పార్టీ ఏ ఆశ చూపడం లేదని కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకుని పార్టీలోకి వస్తున్నారని అన్నారు. పువ్వాడ అజయ్ కుమార్ మమతా రోడ్డులో రెండు డివైడర్లు నాలుగు బల్బులు పెట్టి అభివృద్ధి చేశామని జబ్బలు చరుచుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఖమ్మం అభివృద్ధి వాన వస్తే వల వల గాలి వస్తే గలగల అన్నట్టు ఉందని హితవు పలికారు. పువ్వాడ అజయ్ కుమార్ ఇకనైనా కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు మాని జిల్లాకు నువ్వేం చేసావో చెప్పాలని హెచ్చరించారు.కాంగ్రెస్ ఆరుగారెంటీ లపై బీఆర్ఎస్ అధిష్టానం అవాకులు చవాకులు పేలుతుందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టి ప్రచారం చేయడం బీఆర్ఎస్ కు ఆనవాయితీ అయింది అని అన్నారు. కాంగ్రెస్ ను విమర్శించే ముందు కేటీఆర్, కవిత, హరీష్ రావు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు భారీగా పెరిగాయని రానున్న 20 రోజుల్లో ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కార్పొరేటర్లతో మంత్రి పువ్వాడ



అజయ్ కుమార్ ప్రమాణాలు చేపిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని అయినా కూడా కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగారెంటీలతో టిఆర్ఎస్ కాకావికలం అవుతుందని తెలిపారు.రైతు భరోసా, మహాలక్ష్మి, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు,ప్రతి పంటకు మద్దతు ధర, యువత కోసం విద్యా భరోసా, 2లక్షల ఉద్యోగాల భర్తీ, చేయూత పతకం, మహిళలకు ఉచిత ప్రయాణం హామీలతో కాంగ్రెస్ పై ప్రజలకు ఆదరణ పెరిగిందని ఖచ్చితంగా తెలంగాణలో ఎర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో మంత్రి దీన్ని చూసి తట్టుకోలేక ఆగమాగం అవుతున్నాడని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లి ఓట్లు అడగటానికి భయపడుతున్నారని, కులానికి ఒక బంధు పేరుతో ప్రజలను మోసం చేశారని అన్నారు.జిల్లాలో ఎంతమంది బిసి జనాభా వుంది, ఎంతమందికి బిసి రుణాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఇక నైనా పిచ్చి ప్రేలాపనులు మాని తాను చేసింది ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. నగర కార్పొరేటర్ కామర్తపు మురళి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని ఎంతోమంది ప్రజా నాయకులను తయారుచేసిన పార్టీ కాంగ్రెస్ దేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాచరిక వ్యవస్థ కొనసాగుతుందని ఒక కుటుంబం చేతులో తెలంగాణ బందీగా ఉందని స్పష్టం చేశారు. ఈ రాచరిక వ్యవస్థను అంతమొందించాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని తెలిపారు. పువ్వాడ అజయ్ పువ్వాడ బ్రాండ్ మీద గెలవలేదని చేతి గుర్తు బ్రాండ్ మీద గెలిచి విర్రవీగుతున్నాడని విమర్శించారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల మాట్లాడుతూ... జిల్లాలో పువ్వాడ అజయ్ కు మించిన గజదొంగ ఇంక ఎవరూ లేరని, ప్రభుత్వ యంత్రాంగాన్ని చేతిలో పెట్టుకొని ఆయన చేయని అక్రమాలు లేవని ఆరోపించారు. జిల్లా నుండి పువ్వాడ అజయ్ ను, తెలంగాణ రాష్ట్రం నుండి బీఆర్ఎస్ ను తరిమికొడతామని ప్రతిజ్ఞ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా %ాజ% సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, దుద్ధుకూరి వెంకటేశ్వర్లు, రఫేదా బేగం తదితర నాయకులు పాల్గొన్నారు.

## మదన్‌లాల్ గెలుపును ఎవరూ ఆపలేరు

(మొదటిపేజీ తరువాయి..)

వైరా నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎన్నికల సమన్వయ కమిటీల సమావేశంలో నామ మాట్లాడారు. అందరం సమిష్టిగా కదలి మదన్ లాల్‌ను మంచి మెజార్టీతో గెలిపించు కుందామన్నారు. చిన్న చిన్న విషయాలు పక్కకు పెట్టి, అంతా సమన్వయం, ఐకమైత్యంగా ముం దుకు కదులుదామని అన్నారు. పటిష్టమైన నాయకత్వం, బలముందని, రాత్రీమ్భవళ్లు కష్టించి సీరియస్‌గా పనిచేస్తే మదన్ లాల్ గెలు పును ఎవరూ ఆపలేరని అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో 10 ఏళ్ళు జరిగిన అభివృద్ధిని ఇంటింటికి తీసికెళ్లి విస్తృత ప్రచారం చేయాలని పేర్కొన్నారు. బ్రహ్మాండంగా తెచ్చి న మ్యాని ఫెస్టోను విశదీకరించాలన్నారు. వైరాలో మంచి మెజార్టీ తెచ్చుకుంటేనే మనందరి గౌరవం నిల బడుతుందన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వ మేనని, సీఎం అయ్యేది కేసీఆరేనని అన్నారు. సమన్వయ , బూత్ కమిటీలు రూట్ మ్యాపు లు సిద్ధం చేసుకొని ఎన్నికల కురుక్షేత్రం లోకి దూసుకుపోవాలన్నారు.వైరా గెలిచి, సీఎం కేసీ ఆర్‌కు కానుకగా ఇద్దామని ఎమ్మెల్యే రాములు నాయక్, అభ్యర్థి మదన్ లాల్ అన్నారు. ఇంకా ఈ సమావేశంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, వైరా, ఏన్కూరు, జూలూరుపాడు, కారేపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెట్పీటీసీ లు, పార్టీ ముఖ్య నాయకులు, సమన్వయ, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ములకనాపల్లిలో ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ ప్రచారం

**దుమ్ముగూడెం, కెరటం న్యూస్-అక్టోబరు 17:** కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీ పథకాలపై మండల పరిధి మారుమూల గ్రామమైన ము లకలపల్లి గ్రామంలో కొత్త గుంపు గ్రామంలో ఉన్న వలస ఆదివాసీలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న 6 గ్యారెం టీ పథకాల కార్డులను వివరించారు తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వ అని నియోజకవర్గ ప్రజలు మరో మారు భద్రాచలం శాసనసభ్యులు గౌరవ పొదెం వీరయ్య ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంగాల వెంకటేష్ దుమ్ముగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడి చంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు సోడి సందేశ్వరరావు సున్నం భద్రం రాజ్ కోంద్రు దుర్గారావు కుంజ మల్లేష్ కొంద్రు రామ చంద్రయ్య తుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పీసువాగు నిర్మాణం పనులు ఎప్పుడు పూర్తి చేస్తారు

(మొదటిపేజీ తరువాయి..)

గంగాదేవి గుప్ప, కొత్తబంజర, పాత బంజరలో పర్యటించి ఓటర్లను ఓట్లు అభ్యర్దిం చారు. గ్రామస్తులతో కలిసి పీసువాగు ప్రాం తాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ 1989లో రూ.34 లక్షలు మంజూరు చేసి 33 ఏళ్ళుగా నలుగురు ఎమ్మెల్యేలు మారినా నేటికి ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. పీసువాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే మల్లారం, నర్సింహాసాగర్, లక్ష్మీదేవిపల్లి, బంజర, గుండ్లమాడుగు తదితర గ్రామాల్లోని సుమారు ఐదువేల ఎకరాలకు సాగునీరు అందుతుం దని, రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.గిరిజనుల పట్ల వైఖరికి పీసువాగు నిర్మాణమే నిదర్శన మన్నారు.కొత్తగూడెంలో బీఎస్పీ గెలిచిన ఆరు నెలల్లో పీసువాగు ప్రాజెక్టు పనులను పునరు ద్ధరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల,పట్టణ అధ్యక్షులు కాటబోయిన వసుంధర,కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి,అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కోలా మల్లికా, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం రాజకీయాల్లో వద్దిరాజు మార్క్

(మొదటిపేజీ తరువాయి..)

దూరంగా ఉంటున్న నాయకులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి వారిని తిరిగి పార్టీలోనే కొనసాగేలా తన రాజకీయ చతురతతో ముందుకు సాగుతున్నారు. వరుస సమావేశాలు నిర్వహిస్తూ అం దరికీ అందుబాటులో ఉంటూ అందరివాడిలా అడుగులు వేస్తు న్నారు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర. నవంబర్ 5న నిర్వహిం చనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేసేలా క్యాడర్ ను సమాయత్వం చేస్తున్నారు.

**వనమా అంటే కేసీఆర్‌కు గౌరవం, అభిమానం..**

వనమా అంటే కేసీఆర్‌కు గౌరవం, అభిమానం అని, ఆయ న వనమా కుటుంబాన్ని ఇంటికి పిలిపించుకుని భోజనం చేశా రని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. నమ్మకం లేనప్పుడే గ్యారంటీలు, వారంటీల గురించి మాట్లాడుతారని, ప్రతిపక్షాల కుట్రలు, కుతంత్రాలను ప్రజలు నమ్మరని తెలిపారు. వెంకట్రావు పగటి కలల్ని కేసీఆర్ భగ్నం చేశారన్నారు. బీసీల పట్ల కేసీఆర్ కు ప్రేమ ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనమని తెలిపారు. నవంబర్ 5న 80వేల మందితో కేసీఆర్ సభను విజయవంతం చేసి వనమా గెలుపును ఖాయం చేసుకుందామని తెలియజేశారు. పాల్వంచలోని వనమా నివాసంలో నియోజకవర్గ ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యకర్తను ఉద్దేశించి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడారు. మనిషి మీద,వస్తువుపై నమ్మకం లేనప్పుడే గ్యారంటీలు, వారంటీలనే మాటలు వినపడతాయని, సం దర్భాలు వస్తాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఇప్పుడు గ్యా రంటీలంటూ దేశాన్ని 50ఏళ్ల కు పైగా పాలించిన కాంగ్రెస్ ఊదరగొడ్తున్నదని, మన భార తీయులు పడుతున్న కష్టాలు, నష్టాలన్నింటికి ఆ పార్టీనే మూల కారణమన్నారు. బీఆర్ఎస్ కొత్తగూడెం నియోజకవర్గ ఇంఛార్జిగా ఉన్న ఎంపీ రవిచంద్ర మంగళవారం మధ్యాహ్నం పాత పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో ముఖ్య కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాల కుట్రలు, కుతంత్రాలు ఇక సాగవని,డబ్బు సంచులతో వచ్చే దొంగలను తెలివైన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు ఏ మాత్రం విశ్వసించరని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు. వనమా చేతిలో ఘోరంగా ఓడిపోయిన జలగం వెంకట్రావు ఢిల్లీ, హైదరాబాద్ లలో కోర్టు చుట్టూ తిరిగి ఏదో సాధించానని గొప్పలకుపోతే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన పగటి కలల్ని వమ్ము చేశారన్నారు.వనమాను కుటుంబంతో సహా ప్రగతిభవన్ కు ఆహ్వానించి కలిసి భోజనం చేయడాన్ని గుర్తు చేస్తూ,బీసీల పట్ల కేసీఆర్ కు ఉన్న ప్రేమాభిమానాలకు ఇదే ప్రబల నిదర్శనమన్నారు. సీనియర్ ఎమ్మెల్యే అయిన వనమా అంటే కేసీఆర్ చాలా గౌరవం ఉందని, తనకు పెద్దన్న వంటి వెంకటేశ్వరరావును భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకే ఇక్కడకు వచ్చానన్నారు. తాను ఇంఛార్జిగా నియమితులైనప్పుడు వినపడిన ఊహాగానాలు, పుకార్లు ఉత్తివేనని తేలిపోయిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.సంపద సృష్టించడం పేదలకు పం చడం అనే గొప్ప ఆశయంతో కేసీఆర్ ముందుకు సాగుతున్నా రని, రాష్ట్రం చుట్టూ జలాలతో ఫెన్సింగ్ నిర్మించారన్నారు. సీతారామ ప్రాజెక్టు కూడా త్వరలో జాతికి అంకితం కానున్నదని,కాలం కూడా కలిసివస్తున్నదని, కేసీఆర్ రూపంలో మనకిది అదృష్టం,వరం అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కొత్తగూడెం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి 3వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, ఇదొక రికార్డు అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.వచ్చే నెల 5వ తేదీన ఇక్కడ జరిగే బీఆర్ఎస్ సభకు 80వేల మందికి పైగా హాజరై విజయవంతం చేయడం ద్వారా వనమా గెలుపును ఖాయం చేసుకుందామన్నారు.కొత్తగూడెం మండలం, కొత్తగూడెం మునిసిపాలిటీ,సుజాతానగర్, చుంచు పల్లి, లక్ష్మీదేవీపల్లి, సుజాతానగర్, పాల్వంచ మండలాలకు చెందిన నాయకులు,కార్యకర్తలతో ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే వనమాతో కలిసి బృందాల వారీగా సమావేశమై ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాల్సిం దిగా దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జెడ్పీ వైస్- ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కొత్తగూడెం మునిసిపాలిటీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ,వైస్ ఛైర్మన్ వీ.దామోదర్,బీఆర్ఎస్ ప్రముఖులు సర్ధార్ పుటం పురుషోత్తం రావు,కొత్వాల శ్రీనివాస్, రాంబాబు, వాసుదేవరావు,కాసుల వెంకట్,జేవీఎస్ చౌదరి, రాజు గౌడ్, హనుమంతరావు, రజాక్, బత్తుల వీరయ్య, సోమిరెడ్డి ప్రసంగించారు.







# నన్ను ఆశీర్వదించి గెలిపించండి

- నియోజకవర్గ అభివృద్ధిలో బాగాస్వాములుకండి
- బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజ్ఞప్తి

**దుమ్ముగూడెం, కెరటంన్యూస్-అక్టోబర్ 17:**

నన్ను మీ తొడ పుట్టిన అన్నలా తమ్ముడిలా భావించి ఆశీర్వదించి త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధిలో బాగాస్వాములు కావాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి తెల్లం వెంకట్రావు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు తన ఎన్నికల ప్రచారం లో భాగంగా తెల్లం వెంకట్రావు మండలంలో ఎన్నికల ప్రచార సుడిగాలి పర్యటన చేశారు ఈ ప్రచారంలో భాగంగా డి కొత్తగూడెం,ధర్మారం, నడికుడి, నందుల చెలక, కే రేగుబల్లి, డబ్ల్యూ ఎల్ రేగుబల్లి, కొత్త దంతనం, సీతారాం పురం, గ్రామలలో పర్యటించి ఆయా గ్రామాలలో బతకమ్మ సంబురాలు జరుపుకుంటున్న మహిళలకు గ్రామస్తులకు బతకమ్మ పండుగ శుభా కాంక్షలు తెలియజేసీ అందరు కారు గుర్తుపై ఓటేసి మీ మండల వాసి నైన నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించి నియోజక వర్గ అభివృధిలో మీరు అందరు భాగ స్వామ్యులు కావాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు సేస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు తాజాగా విడుదల చేసిన ఎన్నికల మేన్ పోస్ట్ లో ప్రజలకు రైతులకు అవసరమైన మరిన్ని సంక్షేమ పథకాలను ప్రకటించారని ప్రతిపక్షాల తప్పుడు హామీలు నమ్మకుండా ఆలోచించి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్నపి చేశారు ఈ క్రమంలో ఎంపిపి రేసు లక్ష్మీ తెల్లం సీతమ్మ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు,, స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## సోయం చోప్రా దేవికి రూ:10వేల ఆర్థిక సాయం

**దుమ్ముగూడెం, కెరటంన్యూస్-అక్టోబర్ 17:**

దుమ్మగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ ,పెద్ద బండిరేవు గ్రామానికి చెందిన విద్యార్థిని నాగర్ కర్నూల్ వ్యవసాయ విద్యా కళాశాలలో చదువుకుంటున్న సోయం వీరాజు కుమార్తె సోయం చోప్రా దేవి( బి ఎస్సి అగ్రికల్చర్) మూడవ సంవత్సరం చదువుతున్నది. మూడో సంవత్సరంలో కట్టవలసిన ఫీజు ఆర్థికంగా వెనుకబడి కట్టలేని పరిస్థితిలో ఉండి ఈ నిరుపేద ఆదివాసి విద్యార్థిని కళాశాలకు వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉంటున్నది చోప్రా తాత్కాలికంగా చదువు కు దూరంగా ఉంటున్న విషయాన్ని కొర్స వెంకటేశ్వరావు(కె.వి) కి మండల ఏవిఎస్పీ నాయకులు తెలియజేయగా. స్పందించిన ఆయన ఈ నిరుపేద విద్యార్థిని చదువులకి 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా మంగళవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామ రాజు చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా సోయం కామరాజు మాట్లాడుతూ. కోర్స వెంకటేశ్వరరావు ఇప్పటికీ అనేక మంది నిరుపేద ఆదివాసి విద్యార్థుల చదువులకి ఆర్థిక సహాయ సహాకారాలు నియోజకవర్గంలో చేశారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ప్రతి ఆదివాసి విద్యార్థిని ,విద్యార్థులు తమ లక్ష్యసాధన పేదరికం అడ్డుగా నిలవకూడదని, ప్రతి సమస్యపై పోరాడి తన లక్ష్యాన్ని చేరుకోవాలని, చదువు మాత్రమే తమ జీవిత లక్ష్యాన్ని చేరడానికి దోహదపడుతుందని, చదువును మెదస్సును ఎవరు దొంగలించలేరని, చదువుని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయొద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోయం ఏసుబాబు, బీఆర్ఎస్ నాయకులు సోయం నర్సింహారావు లు పాల్గొన్నారు

## పర్ణశాల వాసి ముక్కెర రామ్మోహన్‌రావుకి డాక్టరేట్

### హర్షం వ్యక్తం చేసిన పలువురు ప్రముఖులు గ్రామస్తులు

**దుమ్ముగూడెం, కెరటంన్యూస్-అక్టోబర్ 17:**

దుమ్మగూడెం మండల పరిధి పర్ణశాల గ్రామానికి చెందిన ముక్కెర రామ మోహన రావు కు ఉస్మానియా విశ్వవిద్యాలయం లో అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్ (పీహెచ్డీ) లభించింది. వరంగల్ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి )మహిళలలో ఉద్యమిత్వం-ఒక పరిశీలన అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో పిహెచ్ డి పూర్తి చేశారు .



రామ్మోహన్రావు తన బాల్యం ప్రాథమిక పాఠశాల విద్యను తన స్వగ్రామమైన పర్ణశాల గ్రామంలో పూర్తి చేయగా, ఇంటర్, డిగ్రీ చదువులను, భద్రాచలం ప్రభుత్వ కళాశాలలో, ఎం ఏ బిఈడి, ఎల్ఎల్ బి ని ఉస్మానియా యూనివర్సిటీ అభ్యసించారు. రామ మోహన్ రావు ప్రస్తుతం కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తికి డాక్టరేట్ లభించడం పట్ల పలువురు ప్రముఖులు గ్రామస్తులు స్నేహితులు ఆయనకు అభినంద నలు తెలియజేసారు.

## చరిత్రలో నిలిచిన నాయకుడు కర్నాటి కృష్ణయ్య

### సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**నేలకొండపల్లి, కెరటం న్యూస్-అక్టోబర్17:**

ప్రజల పక్షాన పోరాడి చరిత్రలో నిలిచిన నాయకుడు కర్నాటి కృష్ణయ్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు కర్నాటి కృష్ణయ్య 25వ వర్ధంతిని మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కర్నాటి కృష్ణయ్య స్మారక స్థూపానికి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు బైరవునిపల్లి మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కర్నాటి కృష్ణయ్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ జైలు జీవితం గడిపారన్నారు. జిల్లాకు సాగర్ జలాలు తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేశారన్నారు. జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, మండల నాయకులు మచ్చా రఘుపతిరావు, కర్నాటి రవీందర్, మచ్చా రేణుక, చావా గణపతి, కర్నాటి నలినిరాణి, సహాయ కార్యదర్శులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాల్తియా శ్రీను, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, కార్యవర్గ సభ్యులు మాలోతు అయోధ్య, రాయల మాధవరావు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అధ్యక్షుడు పాలపాటి అశోక్, ఆలేటి మహేష్, నారాయణ, కాశాబోయిన అయోధ్య, తెజావత్ బాలాజీ, భూక్యరాములు, వెంకటేశ్వర్లు, చెన్నబోయిన మల్లయ్య, వల్లాలకృష్ణ, వెంకటేశ్వరరావు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

